జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 26, నవంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :04

# మూడు సంక్లిష్టమైన రోబోటిక్ గైనకాలజీ శస్త్రచికిత్సలు చేసిన కేర్

-సింగపూర్, దుబాయ్, భారత్ రోగులకు ఒకే రోజులో శస్త్రచికిత్సలు






7లో..

తలకొండపల్లి నవంబర్25 (ప్రజాజ్యోతి): ఎప్పుడెప్పుడా...అనీ ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికల నగారా మంగళవారం రానే వచ్చింది.గ్రామాలలో ఎన్నికల సందడి పండుగల మొదలైంది.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో స్థానిక ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు సైఅంటే సైఅనేట్లుగా ఎన్నికల సందడి మండలంలో అన్ని గ్రామాలలో మొదలైంది.తలకొండపల్లి మండలంలో అయా గ్రామాల సర్పంచ్ల రిజర్వేష న్లు ఇలా ఉన్నాయి.రాంపూర్ -బీసీ మహిళా,అంతారం -ఎస్సీ మహిళ,బ ల్సులపల్లి తండా -జనర ల్మహిళ,చంద్రధన -ఎస్సీమహిళా,చీపునుంతల -జనరల్ మహిళ,చెన్నారం -ఎస్టీ మహిళ,చౌదరిపల్లి -బీసీ మహిళ,చుక్కాపూర్ -బీసీ జనరల్,దేవుని పడకల్ -జనరల్ మహిళ,గడ్డమీది తండా -ఎస్టీ మహిళ,గౌరిపల్లి -ఎస్టీ జనరల్,గట్టుఇప్పలపల్లి -ఎస్సీ జ నరల్,హర్యానాయక్ తాండ

- గ్రామాలలో మొదలైన ఎన్నికల సందడి
- తలకొండపల్లి మండల సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు..

ఎప్పుడెప్పుడా...అనీ ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికల నగారా మంగళవారం రానే వచ్చింది.గ్రామాలలో ఎన్నికల సందడి పండుగల మొదలైంది.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో స్థానిక ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు సైఅంటే సైఅనేట్లుగా ఎన్నికల సందడి మండలంలో అన్ని గ్రామాలలో మొదలైంది.తలకొండపల్లి మండలంలో అయా గ్రామాల సర్పంచ్ల రిజర్వేష న్లు ఇలా ఉన్నాయి.

-తలకొండపల్లి (ప్రజాజ్యోతి)





# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
శంషాబాద్ లో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ
-932 మహిళా సంఘాలకు,1,06,29,376 రూపాయల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

# తుక్కుగూడ మున్సిపాలిటీని జిహెచ్ఎంసి లో విలీనం




-జీహెచ్ఎంసీలో కొత్తగా 16 మున్సిపాలిటీలు 11 కార్పొరేషన్లు విలీనం
-గ్రేటర్ హైదరాబాద్ పరిధి మరింత విస్తరణ

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- మహిళా సంఘాలకు 3.69 కోట్లు విలువ చేస్తే వడ్డీ లేని రుణాలు చెక్కు అందజేత



# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
### - మహిళా సంఘాలకు 3.69 కోట్లు విలువ చేస్తే వడ్డీ లేని రుణాలు చెక్కు అందజేత







**చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):** మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మహిళలకు ఆర్థికంగా చేయూత అందించేందుకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందిస్తుందని, అర్హులైన మహిళ సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కేజీఆర్ గార్డెన్ లో చేవెళ్ల, శంకర్పల్లి షాబాద్ మొయినాబాద్ మండలాలకు చెందిన 3245 మహిళ సంఘాలకు 3.69 కోట్ల విలువగల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో ఎమ్మెల్యే యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి డిపిఎం జయశ్రీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళా అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలలో పెద్దపీట వేస్తుందన్నారు. మన ప్రాంత అభివృద్ధి మన ప్రజల ఆర్థిక ప్రగతి కోసం ప్రభుత్వం చేపట్టిన అత్యంత ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాలలో వడ్డీ లేని రుణాలు ఒకటి అని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో చిన్న వ్యాపారాలు చేసేవారు కూలీ జీవనం సాగించేవారు మహిళా సంఘాలు స్వయం సహాయక బృందాలు ఇవాల్టికి అధిక వడ్డీరేట్లకు అప్పులు తీసుకొని ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. చిన్న వ్యాపారాన్ని పెద్దగా మార్చే శక్తి ఉన్న ఆర్థిక సాయం లేనందువల్ల ఎంతోమంది వెనకబడిపోతుంటారని ఈ పరిస్థితులను మార్చేందుకు ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం వడ్డీ లేని రుణాలు అని అన్నారు. వడ్డీ లేని రుణాలతో చిన్న వ్యాపారులకు మహిళలకు యువతకు పెద్ద అవకాశాలు లభిస్తాయి అన్నారు. వడ్డీలేకున్న వ్యాపారాన్ని పెంచుకునే సౌలభ్యం ఉంటుందని స్వయం ఉపాధికి ఉత్తమ అవకాశం అని అప్పుల భారీలో నుండి ప్రజలను బయటకు తీసే పథకం అని అన్నారు. వడ్డీ లేని రుణాలు పథకాన్ని ప్రతి ఒక్కరికి చేరవేయాలని నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ప్రతి సంఘానికి ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం ఉండేలా అధికారులు సంఘాల అధ్యక్షులు కృషి చేయాలని నేను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని అన్నారు. ఏమైనా ఏ యువకుడు వ్యాపారం పెట్టాలనుకున్న అభివృద్ధి చెందాలనుకున్న ఆర్థిక అడ్డంగి ఉండకూడదని అదే భావంతో వడ్డీ లేని రుణాలు అమలులో పారదర్శకత వేగం సహకారం ఇవన్నీ ప్రాధాన్యంగా తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మన ప్రాంతాన్ని ఆర్థికంగా బలంగా నిలపాలన్నారు. పేద ప్రజల కోసం మధ్యతరగతి కోసం మహిళల కోసం యువత కోసం వడ్డీ లేని రుణాలు ఒక ఆశాకిరణం అని అన్నారు. ఈ పథకం ప్రతి కుటుంబంలో వెలుగులు నింపేలా నేను మీ పక్కనే ఉంటానని భరోసా ఇచ్చారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అందుకు అవసరమైన సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, ఎంపీడీవోలు హిమబిందు, వెంకటయ్య, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు, జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, కేసారం శ్రీనివాస్ యాదవ్, శంకర్, పడాల ప్రభాకర్, ఏపీఎం భీమయ్య రవీందర్ నర్సింలు నాలుగు మండలాలకు సంబంధించిన పిపీలు డ్వాక్రా సంఘాలు, మండల సమైక్య అధ్యక్షురాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** నాగోల్ డివిజన్ నందు 74 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. దానిలో భాగంగా జైపూరి కాలనీ పార్క్ నందు వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్, పెయింటింగ్, ఆర్చ్ శంకుస్థాపన, జైపూరి కాలనీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, చాణక్యపురి కాలనీలోని పెద్ద పార్క్ నందు ఫెన్సింగ్, పేయిటింగ్ పనులకు శంకుస్థాపన, చాణక్యపురి కాలనీ నందు చిల్డ్రన్ పార్క్ నందు వాకింగ్ ట్రాక్, పేయిటింగ్, ఫెన్సింగ్ పనులకు శంకుస్థాపన, సౌత్ ఎండ్ పార్క్ చిల్డ్రన్ పార్క్ నందు ఫెన్సింగ్, పెయింటింగ్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా గుర్తించి వాటిని పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. శివారు ప్రాంతాల్లో ఉండే ప్రతి ఒక్కరికి డ్రైన్స్, మంచినీటి సౌకర్యం, రోడ్లు నిర్మించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే లో వోల్టేజ్ సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, సతీష్ యాదవ్, సీతారాము లు, శిల్పరెడ్డి, రమేష్ మరియు పలువురు నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### - ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):** కార్మిక వ్యతిరేక ఫాసిస్ట్ మతతత్వ బిజెపి పార్టీ కార్మికులకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి డిమాండ్ చేశారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మంగళవారం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఏఐటియూసి రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి పాల్గొని మాట్లాడుతూ... భారత పారిశ్రామిక రంగాన్ని విదేశీ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడి శక్తులకు ఎదురులేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం 29 రకాల చట్టాలను తొలగించి నాలుగు చట్ట స్వభావం లేని లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే 8 గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానం అమలుకి వస్తుందని దీని ద్వారా కార్మికులకు అదనంగా పని భారం పడుతుందని అన్నారు. కార్మిక వర్గం అంతా ఐక్యమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. 29 రకాల లేబర్ కోడ్ లను పునరుద్ధరించాలని లేకుంటే భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి మహిళా సంఘం నాయకులు లలిత రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### దళిత బిడ్డ వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన ఎఐసిసి విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 25,(ప్రజా జ్యోతి)** దళిత బిడ్డ వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓల్డ్ అల్మాస్గూడ గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి సంబంధించిన గండి నరసింహ కీర్తిశేషులు గండి కమలమ్మల పెద్ద కుమార్తె ప్రియాంక వివాహానికి 25 వేల ఆర్థిక సహాయాన్ని వారి ఇంటికి వెళ్లి అందజేసి తన పెద్ద మనసును చాటుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎఐసిసి విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్ దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానం ఆరోగ్యానికి హానికరం

### -డాక్టర్ కంభంపాటి శైలజ
### - అలియాబాద్ లో మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



**శామీర్ పేట్, నవంబర్ 25,(ప్రజాజ్యోతి)** ధూమపానానికి అందరూ దూరంగా ఉండాలని దూమపాణం వల్ల ఆరోగ్యానికి హానికరం అనీ మెడిసిటి హాస్పిటల్ ప్రొఫెసర్ డాక్టర్ కంభంపాటి శైలజ అన్నారు. మంగళవారం మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు అలియాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో ధూమపానం వల్ల కలిగే దుష్ఫలితాలను ప్లకార్డులను ప్రదర్శిస్తూ సుమారు 150 మంది విద్యార్థులు ఇంటింటికి తిరుగుతూ పొగాకును వదిలి పెట్టాలని చూచిస్తూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ప్రజల కోసం ప్రత్యేకంగా అవగాహన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కంభంపాటి శైలజ మాట్లాడుతూ....ధూమపాన వల్ల ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ధూమపానం సేవించే వారి ఊపిరితిత్తులు త్వరగా పాడవుతాయని, వాటి శక్తి తగ్గి ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా మారుతుందని, అది చివరకు ప్రాణాంతకంగా మారుతుంది అన్నారు. ఊపిరితిత్తులకు సంబంధించిన శ్వాస పీల్చుకోపోవడంలో ఇబ్బంది ఏర్పడిన ఇన్ఫెక్షన్ వచ్చిన నిర్లక్ష్యం చేయకుండా వైద్యులు సంప్రదించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చినా మెడిసిటి హాస్పిటల్ లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ రాకేష్ రెడ్డి, అలియాబాద్ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, బండి రాంరెడ్డి, మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తుక్కుగూడ మున్సిపాలిటీని జిహెచ్ఎంసి లో విలీనం

## -జీహెచ్ఎంసీలో కొత్తగా 16 మున్సిపాలిటీలు 11 కార్పొరేషన్లు విలీనం
## -గ్రేటర్ హైదరాబాద్ పరిధి మరింత విస్తరణ




**మహేశ్వరం, నవంబర్ 25,(ప్రజా జ్యోతి)**హైదరాబాద్ పరిధి మరింత విస్తరించబోతోందని రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం కానున్న మున్సిపాలిటీల జాబితాను విడుదల చేసింది. నగరాభివృద్ధి వేగాన్ని పెంచేందుకు, పరిపాలనా సౌలభ్యం కోసం మొత్తం 16 మున్సిపాలిటీలు, 11 కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో చేర్చాలని నిర్ణయించింది. వీటిలో పెద్దఅంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయాంజల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, తుక్కుగూడ మున్సిపాలిటీ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూముకుంట మున్సిపాలిటీలు ఉన్నాయి. మిగతా 11 కార్పొరేషన్లకు త్వరలో గెజిట్ విడుదల కానుంది. ఈ నిర్ణయంతో జీహెచ్ఎంసీ పరిధి మరింత విస్తరించగా, నగర పరిపాలన, మౌలిక వసతుల అభి వృద్ధికి అనుకూలంగా మారనుందని ప్రభుత్వం తెలిపింది. త్వరలో సంబంధిత పరిపాలనా ఏర్పాట్లు, విలీనం ప్రక్రియపై స్పష్టమైన మార్గదర్శకాలు వెలువడనున్నాయి.


# కాంగ్రెస్ ప్రభుత్వంతో పది ఏళ్ల కల సాకారం



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 25 (ప్రజాజ్యోతి)** 10ఏండ్ల డబల్ బెడ్ రూమ్స్ ఇండ్ల పంపిణి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం, యల్ బి నగర్ ఇంచార్జి మధుయాష్కి సహకారం తో సుమారు 88డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రావడం పేదల కు గర్వకారణం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎరుకల నాంచారమ్మా బస్తీ ప్రెసిడెంట్ జగన్నాధం గంగయ్య అన్నారు. మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10సంవత్సరాలనుండి మన్సూరాబాద్ లోని ఎరుకల నాంచారమ్మా బస్తీ లో ఖాళీగా ఉన్న డబల్ ఇండ్లను అక్కడే నివాసం ఉంటున్న అర్హులైన పేదలకు అందజేయడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు నిదర్శనం అని అన్నారు. గత ప్రభుత్వం లో డబుల్ ఇండ్ల కోసం ఎంతో శ్రమించామని, వాటిని సాధించుకోవడం కోసం కోర్ట్ లను సైతం తలుపుతట్టామని, ఒకానొక దశలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తే అప్పటి ప్రభుత్వం స్పందించలేదని ఆయన గుర్తు చేశారు. రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మంత్రి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవ తో అధికార యంత్రాంగం చక చక పనులు చేయడం తో అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు వచ్చాయన్నారు. త్వరలో లబ్దిదారులకు లబ్ది దారులకు ఇండ్ల తాళాలు అందజేసి పేదలకు కిరాయి భాదలు తప్పేలా చూడాలని అధికారులను కోరారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి
## - అలియాబాద్ లో మహిళా సంఘాలకు వడ్డీలేని ఋణాలు పంపిణీ



**శామీర్ పేట్, నవంబర్ 25,(ప్రజాజ్యోతి)**మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా లోని అలియాబాద్ మున్సిపాలిటీ శుభం గార్డెన్ లో మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన 3120 మహిళా సంఘాల సభ్యులకు రూ. 2 కోట్ల 33లక్షల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళా శక్తి ద్వారా వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ బస్సు లు, సోలార్ ప్లాంట్లు చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, ప్రజలు, మహిళలు ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మేడ్చల్ నియోజకవర్గం లో గత 24 నెలలుగా రెండు కోట్ల 53 లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేశారుని మహేందర్ రెడ్డి వివరించారు.మహిళలు విద్యావంతులైతే తమ పిల్లలను తీర్చిదిద్దుకుంటారు.మహిళలతోనే కుటుంబాల సమాజాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళలు తమ ఉత్పత్తులకు పదును పెట్టి ప్రపంచ మార్కెట్లతో పోటీపడాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మహిళలు విద్యావంతులై అభివృద్ధి చెందుతూనే ఆ సమాజం,ఆ దేశం, ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఇంటి పనులు వంట పనులతో పాటు అభివృద్ధి కోసం అయినా ఆర్థిక వ్యవహారాలలో మహిళలు ముందుకు రావాలని మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, గ్రంధాలయం సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అజయ్ లక్ష్మీ, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, హజ్ కమిటీ మెంబెర్ ముజీబుద్దీన్,అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, ఎంసీ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, ఆర్టియే మెంబెర్ జైపాల్ రెడ్డి, తహసీల్దార్, మహిళా సంఘాలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# అనాజ్‌పూర్ లో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

## మహిళా సాధికారతకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఆడపడుచుకు అండగా ఉంటాం.
## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 25 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం అనాజ్ పూర్ గ్రామంలో ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా మహిళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలని అందజేశారు,ప్రతి ఒక్కరికి అందచేస్తామని హామీ ఇచ్చారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సంబంధించి ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని రాబోయే రోజుల్లో మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సూరిబాబు,కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పాలెం శ్రీనివాస్ గౌడ్.,నాయకులు ఏర్పుల శివయ్య,ఏర్పుల అంజయ్య,కృష్ణ,మహేందర్,కట్ట గణేష్,సిలివేరు వెంకటేష్,హరీష్ తో పాటు గ్రామ మహిళా సంఘాల వివో ఏ లు రాధిక ,అండాలు, అరుణల తో పాటు వివిధ సంఘాల అధ్యక్షులు. సభ్యులు పాల్గొన్నారు.

# అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి)**
నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురా నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న అష్ట లక్ష్మీ సమేత ఆలయ నిర్మాణం కోసం నిజాంపేట కు చెందిన ప్రణవీ ఇన్ఫ్రా డేవలప్పర్స్ అధినేత ఎం నాగ మురళి కృష్ణ ఆలయ గర్భగుడి నిర్మాణం, గర్భగుడి శిఖర నిర్మాణం కోసం 3,00,000/- లక్ష్యల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు, ముఖ్య అతిధిగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంట నగరాలలో అష్టలక్ష్మీ సమేత ఆలయాలు అరుదుగా ఉన్నాయన్నారు, మధురా నగర్ కాలనీలో అష్ట లక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయం, దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణం చివరి దశకు చేరుకుందని దాతలు ముందుకు వచ్చి వస్తురూపేనా,ధన రూపేణా సహకరించి ఆలయ నిర్మాణానికి తమ వంతుగా సహకరించాలన్నారు. ఆలయ గర్భగుడి నిర్మాణం,ఆలయ శిఖర నిర్మాణానికి ముందుకు వచ్చి 3 లక్ష్యల రూపాయలు విరాళంగా అందజేసిన ఎం.నాగ మురళి కృష్ణను ఆయన అభినందించారు, ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశాడు,ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారం అందిస్తానాని,ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి ఒక ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రావు,పి. రాంబాబు,సి హెచ్. లింగయ్య,హన్మంత్ రావు,చలసాని హేమంత్ రావు,ఆర్.ఏ. మద్దయ్య,రామ లక్ష్మారెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు ఇందిరమ్మ చీరల పంపిణీ



**కేశంపేట నవంబర్ 25 (ప్రజా జ్యోతి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి అక్కాచెల్లెళ్లకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లో భాగంగా మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో చీరల పంపి ణీ కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా మండల పరిధిలోని ఆడపడుచులు గతంలో ఇచ్చిన చీరల కంటే ఇందిరమ్మ చీరలు నాణ్యంగా ఉన్నాయని హర్షం వ్యక్తం చేశారు  చౌలపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వీరేశం ఇందిరమ్మ చీరల ను మహిళలకు అందజేశారు చేశారు అదేవిధంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నాయకులు ఇందిరమ్మ చీరలను మహిళలకు అందజేశారు ఈ కార్యక్రమంలో  అధికారులు నాయకులు పంచాయతీ కార్యదర్శి విద్యావతి దేవి వివో జూలపల్లి మాధవి ఆడపడుచులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జిహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం

### - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి)**:  హైదరాబాద్ ట్యాంక్ బండ్ లోని హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జిహెచ్ఎంసీ కౌన్సిల్ ప్రస్తుత పాలకవర్గం పదవి కాలంలో చివరి సమావేశం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల వి జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పలు  హైదరాబాద్ ఎమ్మెల్యే లు, జిహెచ్ఎంసీ కార్పొరేటర్లతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నా గేందర్ యాదవ్. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి డివిజన్ లో ముఖ్యంగా శానిటేషన్ పై దృష్టిసారించాలని, వీధి దీపాలు, సి ఆర్ఎంపి రోడ్లు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారులను ఆదేశించి తగిన చర్యలు చేపట్టి సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించి శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని మేయర్ ని విజ్ఞప్తి చేశారు. సమావేశ విరామంలో ఫోటో సెషన్ లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

## మల్లన్న గుడికి 51 వేలు విరాళం

### - తన కుమారుడి పుట్టినరోజు విరాళం అందజేసిన అత్తెలి మహేందర్ రెడ్డి





**చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):** చేవెళ్ల గ్రామానికి చెందిన అత్తెలి మహేందర్ రెడ్డి తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయానికి 51 వేలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు.  అత్తెలి మహేందర్ రెడ్డి కుమారునికి వారి కుటుంబ సభ్యులకు మల్లన్న స్వామి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు మనస్ఫూర్తిగా కోరారు.  మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని అన్నారు.

# మూడు సంక్లిష్టమైన రోబోటిక్ గైనకాలజీ శస్త్రచికిత్సలు చేసిన కేర్

### -సింగపూర్, దుబాయ్, భారత్ రోగులకు ఒకే రోజులో శస్త్రచికిత్సలు

**హైదరాబాద్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :** మూడు సంక్లిష్టమైన రోబోటిక్ గైనకాలజికల్ శస్త్రచికిత్సలను ఒకే రోజు ముగ్గురు సింగపూర్, దుబాయ్, భారత్ దేశాలకు చెందిన మహిళలకు బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో విజయవంతంగా నిర్వహించినట్లు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజూ ఎస్. నాయర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్సలన్నిం టినీ పద్మశ్రీ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ ఖ్యాతి గన్న రోబోటిక్ సర్జన్ డాక్టర్ మంజుల అనగాని నేతృత్వంలో నిర్వహించారు. ఒకే శస్త్రచికిత్సలో అత్యధిక ఫైబ్రాయిడ్‌లను తొలగించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన వైద్య నైపుణ్యం ఆమె ప్రత్యేకతగా నిలిచిందని అన్నారు. రోబోటిక్స్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఇది ముఖ్యమైన ముందడుగని అన్నారు. ప్రత్యేకంగా మహిళల ఆరోగ్య సేవల్లో తమ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా



విస్తరించుకునే సందర్భంలో ఈ విజయం గర్వకారణంగా నిలిచిందని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు.

# సూర్య నగర్ కాలనీకి బస్ సర్వీస్ ప్రారంభోత్సవం

### ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, డిఎం విజయ్ కుమార్

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 25 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ కుంట్లూరు రోడ్డు సమీపంలో గల సూర్య నగర్ కాలనీకి నూతన బస్ సర్వీస్ ను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,హయత్ నగర్ డిపో 1 మేనేజర్ విజయ్ కుమార్ కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన బస్ సర్వీస్ హయత్ నగర్ నుండి కుట్లూరు రోడ్డు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రక్కనుండి  సూర్య నగర్ కాలనీ,పద్మాలయ కాలనీ, మహా గాయత్రీ నగర్, సుబ్రహ్మణ్య కాలనీ మీదుగా జూబ్లీ బస్ స్టేషన్ కు చేరుకుంటుందన్నారు. సూర్య నగర్ కాలనీ పరిసర ప్రాంతాల సుమారు పది కాలనీలకు ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. ఉదయం 8:10 నిమిషాలకు సూర్య నగర్ కాలనీ నుండి బయలుదేరి జేబీఎస్ చేరుకుంటుందని,సాయంత్రం 4:55 కు జూబ్లీ బస్ స్టేషన్ నుండి బయలుదేరి సాయంత్రం 6:00 గంటలకు సూర్య నగర్ కాలనీ చేరుకుంటుందన్నారు. ఈ బస్సులు మహాలక్ష్మి పథకం కూడా వర్తిస్తుందని,ఉద్యోగులు విద్యార్థులు మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు బండారి భాస్కర్,కాలనీవాసులు,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



# కొండాపూర్ లో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు

### - ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి



**శేరిలింగంపల్లి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి)**:  శేరిలింగంపల్లి నియోజకవర్గపరిధిలో కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు చేసిన శుభసందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సిఐ లక్ష్మణ్ గౌడ్,ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గపరిధిలో కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు చేసిన శుభసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృత్ఞతలు తెలియచేస్తున్నాను అని,మాధకద్రవ్యాల ను అరికట్టడి చేసే దిశగా ఎక్సైజ్ శాఖ ను మరింత బలోపేతం చేస్తున్నామని,ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది రిక్రూట్మెంట్ తో పాటుగా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఆదాయం కాదు ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితం అందించడానికి కృషి చేస్తున్నాం అని,డ్రగ్స్ ను అరికట్టాలని,ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజల బాగు కోసం నిరంతరం కృషి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

# నూతన విగ్రహ ప్రతిష్ట

**బషీరాబాద్ నవంబర్ 25 ప్రజా జ్యోతి** తాండూర్ మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహరాజ్,యం రోహిత్ మహరాజ్ సహాయంతో  బషీరాబాద్ మండల కేంద్రములో మంగళవారం 4వ 5వ వార్డులో (గోసాయి గల్లీ) లో మంత్రాల నడుమ నాగుల ప్రతిష్టపన చేసిన పురోహితులు. 2023 సాధారణ ఎన్నికలు తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి ప్రచారంలో భాగంగా కాలనీ వాళ్ళు యం రోహిత్ మహరాజ్ ని పురాతనమైన ఉన్న నాగుల దేవాలయానికి నూతనంగా నిర్మించి, నూతన విగ్రహాల ను ప్రతిష్ఠ చేయాలని రోహిత్ మహరాజ్ ని కోరగా,తమ స్వాంత నిధులతో రోహిత్ మహరాజ్ నూతన దేవాలయం నిర్మించి ఇవాళ నూతన దేవాలయం, అందులో నగలను ప్రతిష్టా చేయ ంచారు, అందుకు కాలనీ వాసులు తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి,తాండూర్ మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహరాజ్, యం రోహిత్ మహారాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.  ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ సిద్ధార్థ, మాజీ ఎంపిటిసి నరేష్, సాబన్న, విష్ణు, కాళీద్, గోపాల్,



# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ లో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

- 932 మహిళా సంఘాలకు, 1,06,29,376 రూపాయల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







**రాజేంద్రనగర్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి)** మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని 932 మహిళా స్వయం సహాయక సంఘాలకు 1,06,29,376 రూపాయల చెక్కులను మంగళవారం శంషాబాద్లోని ఫంక్షన్ హాల్ లో రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకటరెడ్డి, శంషాబాద్ ఎంపీడీవో మున్ని, తహసీల్దార్ రవీందర్ దత్ కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీలేని రుణాలను అందజేయడం ద్వారామహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడతాయనీ అన్నారు. వ్యాపార విస్తరణ, స్వయం ఉపాధి పెంపుదలకు ఇది తోడ్పడుతుందనీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందనీ అన్నారు. తెలంగాణలో గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. మహిళల ఆర్థిక సాధికారతను లక్ష్యంగా చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిందన్నారు. మహిళా సంఘాలపై వడ్డీల భారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వమే ఆ వడ్డీలను క్రమం తప్పకుండా చెల్లిస్తోందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక పథకాలను ప్రారంభించిందని, మహిళా సంఘాల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, స్థానిక నాయకులు, మహిళల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

- చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి

- మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత



**చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):** సీసీ రోడ్లపై తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి డిమాండ్ చేశారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలంటూ బీజేపీ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు,స్థానికులతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ రాఘవేంద్ర కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న సీసీ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు అత్యవసరమని పేర్కొన్నారు. ఎందుకంటే ఈ మార్గంలో మోడల్ స్కూల్, ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్, ఎస్సి హాస్టల్ వంటి విద్యాసంస్థలకు వెళ్తున్న వందలాది విద్యార్థులు ప్రతిరోజూ రాకపోకలు చేస్తున్నారు. పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్ డబ్బులు కోసం పెద్ద సంఖ్యలో వృద్ధులు సైతం ఇదే రహదారిని వినియోగిస్తున్నారని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా రెండు సినిమా థియేటర్లు ఉండటం,గురువారం అంగడి బజార్ రోజున ప్రజలు భారీగా రాకపోకలు చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతోందని,వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి ఏర్పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకుని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులు మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ శర్వలింగం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి ఆరేపల్లి అశోక్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, స్వచ్ఛభారత్ సెల్ జిల్లా కార్యదర్శి పిసరి శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం టౌన్ అధ్యక్షులు బండారు చంద్రశేఖర్ రెడ్డి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి వడ్డే గణేష్, బిజెపి నాయకులు చాకలి శ్రీనివాస్, బీరప్ప, కరుణాకర్, రాజు, యాదయ్య, రమణమూర్తి, పగ వెంకటేష్, జయసింహా రెడ్డి మరియు బిజెపి బీజేవైఎం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ శ్రీ చైతన్యలో విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ

- ఏ దేశం సైన్స్ పై పట్టు సాధిస్తుందో ఆ దేశం అభివృద్ధిలో ముందుంటుంది

- శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 25 (ప్రజాజ్యోతి)** శాస్త్రీయ దృక్పథమే సరైన భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఏ దేశము సైన్సును సరిగ్గా ఉపయోగించుకుంటుందో ఆ దేశము అభివృద్ధి పదంలో ముందు వరసలో ఉంటుందని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అన్నారు. తుర్కయంజాల్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో నాసా ప్రాజెక్టుల్లో పాల్గొనే విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రీ చైతన్య పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం సతీష్, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి ఆర్ డి ఓ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సంతానం తో కలసి విద్యార్థులకు వారి చేతుల మీదుగా నాసా కిట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సంతానం మాట్లాడుతూ నాసా పోటీల్లో పాల్గొనడం వలన విద్యార్థులకు అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. స్పేస్ సెంటర్లలో మానవ నివాసానికి యోగ్యమైన పరిస్థితుల మీద రీసెర్చ్ చేయడం కోసం నాసా వారు ప్రతి ఏటా విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నారు అన్నారు. పిల్లల్ని ఆ దిశగా ఆలోచింపజేయడం ద్వారా సృజనాత్మకమైన శాస్త్రీయ దృష్టిని వారిలో కలిగించే విధంగా శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డిగారు, కోఆర్డినేటర్ జితేందర్ గారు, తుర్కయంజాల్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శమంతకమణి గారు. డీన్ నవ్య, ప్రైమరీ ఇన్చార్జ్ కరుణ్, శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 72 ఏళ్ల వృద్ధురాలి ప్రాణాలు కాపాడిన కేర్ వైద్యులు



**హైదరాబాద్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి) :** మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ లో నల్గొండకు చెందిన 72 ఏళ్ల వృద్ధురాలు ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నప్పటికీ, అధిక రిస్క్‌తో కూడిన లాపరోస్కోపిక్ పిత్తాశయ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్లా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కిడ్నీ ఫెయిల్యూర్, షుగర్, బీపీ వంటి దీర్ఘ కాలిక వ్యాధులతో ఆస్పత్రికి చేరుకున్న ఆమెకు సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, రోబోటిక్ సర్జరీ విభాగం సీనియర్ కన్సల్టెంట్, హెడ్ డా. భూపతి రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలోని బృందం లాపరోస్కోపిక్ అథెసియోలిసిస్, కోలిసిస్టెక్టమీతో పాటు పూర్తి పెరిటోనియల్ వాష్ నిర్వహించిందని తెలిపారు.

## పిజెటిఎయులో బీఎస్సీ హోమ్ సైన్స్/కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ సైన్స్, టెక్నాలజీ కోర్సులకి ఈ నెల 27 వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్



**రాజేంద్రనగర్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం నకు అనుబంధం గా ఉన్న సైఫాబాద్ హోమ్ సైన్స్/ కమ్యూనిటీ సైన్స్ కళాశాల లో ఖాళీ గా ఉన్న నాలుగేళ్ల బీఎస్సీ హోమ్ సైన్స్/కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ టెక్నాలజీ కోర్సు ల్లో ప్రవేశాల కోసం ఈ నెల 27 వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. విజయలక్ష్మి ఒక ప్రకటన లో తెలిపారు. %యీ జూగ్రాజజు%-2025 లో అర్హత సాధించి ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ స్పాట్ కౌన్సిలింగ్ కి నేరుగా హాజరు కావొచ్చని విజయలక్ష్మి తెలిపారు. 27 వ తేదీ మధ్యాహ్నాం హ్నం రెండు గంటల నుంచి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో ఈ కౌన్సిలింగ్ ని నిర్వహించనున్నట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి మహిళా శిశు సంక్షేమ శాఖలో CDPO, extension officer ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అలాగే వైద్య, ఆరోగ్య రంగాలలో డైటీ షియన్ ఉద్యోగాలు లభిస్తాయని, టెక్స్టైల్స్ తదితర రంగాల్లో ప్రభుత్వ,ప్రయివేటు రంగాలలో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని విజయ లక్ష్మి వివరించారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ www.pjtau.edu.in లో చూడవచ్చని విజయలక్ష్మి తెలిపారు.

## శ్రీ అయ్యప్ప స్వామి 25వ మహాపడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి)** అమీర్పేట్ లోని ఎల్లారెడ్డి గూడ సాయి మణికంఠ నిలయంలో గొంటి శ్రీనివాస యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ మహాపడి పూజ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మాజీ మంత్రివర్యులు శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొనడం జరిగింది.. అనంతరం శ్రీ అయ్యప్ప స్వామివారికి, స్వాములు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి చేశారు.. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## తొండుపల్లిలో ఇందిరమ్మ ప్లాట్ల కబ్జాకు విముక్తి కల్పించాలి-గ్రామ నాయకులు



**రాజేంద్రనగర్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండుపల్లిలోని ఇందిరమ్మ కాలనీ లోని ప్రభుత్వ ఫ్లాట్లను అక్రమంగా ఆక్రమించిన వారి నుండి కాపాడాలని శంషాబాద్ మండల తహసిల్దార్ రవీందర్ దత్ కు వినతిపత్రం అందించిన తోండుపల్లికి చెందిన గ్రామ నాయకులు. శంషాబాద్ మండల తొండుపల్లి గ్రామం లోని ఇందిరమ్మ కాలనీ లో 2009 లో అప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కోసం లేఔ ట్ వేసి లబ్దిదారులకు ఫ్లాట్లను కేటాయించింది. ఇలా కేయించిన ఫ్లాట్లు కాకుండా మిగిలిన 24 ఫ్లాట్లు ఎవ్వరికి కేటాయించకుండా ప్రభుత్వం అధీనంలో ఉన్నాయి. అయితే ఇదే అదునుగా కొంతమంది ప్రజా ప్రతినిధులు, బడా బాబులు కలిసి వీటిని కబ్జా చేసి రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయం పై గ్రామ పెద్దలు మరియు ప్రజలు కలిసి ప్లాట్లను కాపాడాలని తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. తక్షణమే నిర్మాణాలు ఆపి వెంటనే కబ్జాదారులను అక్కడినుండి తొలగించాలని కోరగా దీనికి తహసీల్దార్ రవీందర్ దత్ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్మగంటి అంజయ్య, నాయకులు పేదిరిపాటి సుధాకర్, భాత్కు శ్రీనివాస్, రాచమల్ల జయసింహ, తుప్పర అశోక్, రాచమళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్ డీసీపీగా వై.వి.ఎస్. సుధీంద్ర బాధ్యతలు స్వీకరణ






**శేరిలింగంపల్లి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్ డీసీపీగా, ఇన్ చార్జ్ సైబర్ క్రైమ్స్ డీసీపీగా వై. వి. ఎస్. సుధీంద్ర ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్ గ్రూప్-1 అధికారి అయిన సుధీంద్ర, హైదరాబాద్‌కు చెందినవారు . ఆయన హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్, అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా విధులు నిర్వర్తించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై వేగవంతమైన విచారణకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ మోసాలు, సాంకేతిక నేరాలను ఎదుర్కోవడానికి, సంబంధిత సాంకేతిక సంస్థల సమన్వయంతో, పౌరులను ఆర్థిక మోసాలు, ఆన్‌లైన్ దుర్వినియోగం, ఇతర సాంకేతిక నేరాల నుండి రక్షించడం ప్రధాన లక్ష్యమని డీసీపీ స్పష్టం చేశారు.

## ఓల్డ్ బోయిన్ పల్లి భవాని నగర్‌లో వీధికుక్కల బెడదపై స్పందించిన అధికారులు కుక్కల పట్టివేత



**బోయిన్ పల్లి, నవంబర్ 25. (ప్రజా జ్యోతి):** భవాని నగర్‌లో పెరుగుతున్న వీధి కుక్కల బెడదపై ప్రజా జ్యోతిలో వచ్చిన వార్తను అధికారులు గమనించి తక్షణమే స్పందించారు. స్థానిక నివాసులు పలుమార్లు సమస్యను నివేదించిన నేపథ్యంలో మంగళవారం ఉదయం మున్సిపల్ శాఖ ప్రత్యేక బృందం భవాని నగర్‌కు చేరుకుని వీధికుక్కలను పట్టివేత చర్యలు చేపట్టింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలతో చర్యలు తీసుకున్నామని మున్సిపల్ సిబ్బంది తెలిపారు.

# తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సేకరించాలి

**-బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**18వ, 9వ డివిజన్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్ శరత్ చంద్ర**






**రాజేంద్రనగర్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరి దెగ్గర తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి సేకరించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 18వ డివిజన్ ఎస్విబిఎస్ కాలనీ, 9వ డివిజన్ భరత్ నగర్ కాలనీలో పారిశుద్ధ్య పనులను, డోర్ టు డోర్ సేకరిస్తున్న చెత్త సేకరణ పనులను, స్వీపింగ్ పనులు కమిషనర్ శరత్ చంద్ర పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు కూడా ఇండ్లలోని చెత్తను తడి చెత్తను పొడి చెత్తను వేరుగా సేకరించాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు. రోడ్లపై చెత్త లేకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ కార్మికులు శుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ జవాన్లు యాదగిరి, జగన్ మోహన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసిలో తూముకుంట పురపాలక సంఘం విలీనం

**- 27 పురపాలక సంఘం కార్యాలయాలను విలీనం చేస్తూ క్యాబినెట్ ఆమోదం**

**- వివరాలు వెల్లడించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**- మూడు పురపాలక సంఘాలను జిహెచ్ఎంసిల విలీనం చేయకపోవడంతో సంతోషం వ్యక్తం చేస్తున్న పలువురు ఆశావాహులు**




**శామీర్ పేట్, నవంబర్ 25, (ప్రజాజ్యోతి)** తూముకుంట పురపాలక సంఘంతో పాటు 26 పురపాలక సంఘాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేసినట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీధర్ బాబు 27 పురపాలక సంఘం కార్యాలయాలను జిహెచ్ఎంసీలో విలీనం కావడానికి క్యాబినెట్ సైతం ఆమోదం తెలిపిందన్నారు. ఈ విధంగా తూముకుంట పురపాలక సంఘం జిహెచ్ఎంసిలో విలీనం కావడంతో తూముకుంట నుంచి పోటీ చేసే ఆశావాహులు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. సంతోషం వ్యక్తం చేస్తున్న అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లం పేట్ పురపాలక సంఘాల నాయకులు రాష్ట్రంలోని 27 పురపాలక సంఘ కార్యాలయాలను జిహెచ్ఎంసిలో విలీనం చేయగా ఇటీవల నూతనంగా పురపాలక సంఘ కార్యాలయాలుగా ఏర్పాటైన అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లం పేట్ పురపాలక సంఘాల కార్యాలయాలను జిహెచ్ఎంసిలో విలీనం చేయకపోవడంతో పురపాలక సంఘం చైర్మన్, కౌన్సిలర్ గా పోటీ చేసే ఆశావాహులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పరికిచెరువు మరియు ఆలయ భూముల కు సరిహద్దులను నిర్ణయించండి

### హైడ్రా కమిషనర్ కు వినతి.




**కుత్బులాపూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి)** కుత్బులాపూర్ మండలం గాజులరామారం జోన్ లోని పరికిచెరువు మరియు జగద్గిరిగుట్ట లో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను సర్వే చేసి సరిహద్దులను నిర్ణయించి చుట్టూ ఫెన్సింగ్ వేయాలని కోరుతూ నిన్న సోమవారం రోజున హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి పరికిచెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పరికిచెరువు పరిరక్షణ కమిటీ నాయకులు ఉమా మహేష్, సాయి పంతుల, పవన్ ,వంశీ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రజ వాణిలో కలిసి గతంలో పరికిచెరువు మరియు ఆలయ భూములకు సంబంధించి అన్యాక్రాంతం కాకుండా హైడ్రాధికారులు చర్యలు తీసుకున్నారని దానివల్ల భూకబ్జాలు తగ్గిపోయినప్పటికీ, ఒకవేళ సరిహద్దులు నిర్ణయించకపోతే ఏదో ఒక రోజు వాటిని కూడా కబ్జాదారులు అమ్మేసే పరిస్థితి ఏర్పడుతుందని దానివల్ల పేద ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉంది కాబట్టి అలాంటి నష్టం జరగకుండా సరిహద్దులను నిర్ణయించి ఫెన్సింగ్ వేయాల్సిందిగా కోరడం జరిగింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి స్థానిక అధికారులకు ఫెన్సింగ్ వెయ్యడానికి చర్యలు చేపట్టాలని అక్కడే ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# మోగిన స్థానిక ఎన్నికల....నగరా

## -గ్రామాలలో మొదలైన ఎన్నికల సందడి
## -తలకొండపల్లి మండల సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు..



**తలకొండపల్లి నవంబర్25 (ప్రజాజ్యోతి):** ఎప్పుడెప్పుడా...అనీ ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికల నగారా మంగళవారం రానే వచ్చింది.గ్రామాలలో ఎన్నికల సందడి పండుగల మొదలైంది.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో స్థానిక ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు సైఅంటే సైఅనేట్లుగా ఎన్నికల సందడి మండలంలో అన్ని గ్రామాలలో మొదలైంది.తలకొండపల్లి మండలంలో అయా గ్రామాల సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.రాంపూర్ –బీసీ మహిళా,అంతారం –ఎస్సీ మహిళ,బ ల్లులపల్లి తండా –జనర ల్‌మహిళ,చంద్రధన –ఎస్సీమహిళా,చీపునుంతల –జనరల్ మహిళ,చెన్నారం –ఎస్టీ మహిళ,చౌదరిపల్లి –బీసీ మహిళ,చుక్కాపూర్ –బీసీ జనరల్,దేవుని పడకల్ –జనరల్ మహిళ,గడ్డమీది తండా –ఎస్టీ మహిళ,గౌరిపల్లి –ఎస్టీ జనరల్,గట్టుఇప్పలపల్లి –ఎస్సీ జనరల్,హర్యానాయక్ తాండ –ఎస్టీ మహిళ,జంగారెడ్డిపల్లి –ఎస్సీ జనరల్,జూలపల్లి –బీసీ జన రల్,ఖానాపూర్ –జనరల్‌మహిళ,కోరింతకుంట తండా –ఎస్టీ మహిళ,లింగరావుపల్లి –జన రల్,మెదక్ పల్లి –ఎస్సీ జనరల్,పడమటి తండా –ఎస్టీ జనరల్,పడకల్ –జనరల్ మహిళ,పాతకోట తండా –ఎస్టీ జనరల్, పెద్దూర్ తండా –ఎస్టీ జనరల్,పులిసింగ్ తండా –ఎస్టీ జనరల్,తలకొండపల్లి –జనరల్,తుమ్మలకుంట తండా –ఎస్టి మహిళ,వీరన్నపల్లి –జనర ల్,వెల్జాల్ –ఎస్సీ మహిళ,వెంకటాపూర్ –జనరల్ మహిళ,వెంకటాపూర్ తండా –జనరల్,వెంకట్రావు పేట్ –జనరల్,మాదాయిపల్లి –జనరల్ ఇలా మండల ఎలక్షన్ అధికారి ఎంపిడీఓ సర్పంచ్‌ల రిజర్వేషన్లు ప్రకటించారు.ఎలక్షన్ కమిషన్ స్థానిక ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించడం జరుగుతుంది.కాబట్టి రెండో విడతగా తలకొండపల్లి మండల సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల నుండి ఇనెల 30న సర్పంచ్ వార్డు మెంబర్ల నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది.అలాగే డిసెంబర్ 14న ఉదయ 7గంటల నుండి మద్యాహ్నం 1గంటల వరకు పోలింగ్ నిర్వహించి తదనంతరం మద్యాహ్నం 2గంటల నుండి ఓట్ల లెక్కింపు.తదనంతరం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌ల ఫలితాలు వెలువడడం జరుగుతుందని ఎంపీడీఓ శ్రీకాంత్ తెలిపారు.

# ఒంటరిగా ఉన్న వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మహేశ్వరం ఎస్ హెచ్ ఓ హెచ్ వెంకటేశ్వర్లు



**మహేశ్వరం, నవంబర్ 25,(ప్రజా జ్యోతి)**రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ ఆదేశాల మేరకు రాచకొండ పోలీస్ కమీషనరేట్ సెక్యూరిటీ కౌన్సిల్ గోల్డెన్ కేర్ ను మహేశ్వరం డిసిపి కె.నారాయణ రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో మహేశ్వరం పి.ఎస్ ఎస్. హెచ్ .ఓ హెచ్.వెంకటేశ్వర్లు పి.ఎస్ పరిధిలో గల సిరిగిరిపురం, గంగారాం, కల్వకోల్, అకన్పల్లి గ్రామాలలో ఒంటరిగా ఉన్న 60 ఏళ్లు పైబడిన వృద్ధుల వివరాలను తీసుకొని గుర్తించి వాళ్లకు అండగా ఉంటూ, వాళ్లకు నిత్యావసర సరుకులు, పండ్లు, అనారోగ్యంగా ఉన్నవారికి మెడిసిన్స్ ఇవ్వడంతో పాటు, ప్రస్తుతం చలి కాలం కావడంతో చలికి ఇబ్బంది పడుతుండటం చూసి వాళ్లకు రగ్గులను, స్వెటర్స్ , మఫ్లర్స్ ను ఇవ్వడం జరిగింది. వృద్ధ మహిళలను పురుషులను మహేశ్వరం సిఐ సారు, సెక్టార్ ఎస్సై , పీటర్ మొబైల్ సిబ్బంది వారానికి రెండుసార్లు వాళ్లను సందర్శించి వాళ్ళ యొక్క బాగోగులు తెలుసుకొని భరోసా కల్పిస్తున్నామని అన్నారు.

# శ్రీశ్రీశ్రీ మహాంకాళమ్మ దేవాలయ ధ్వజస్థంభప్రతిష్ఠా మహోత్సవం

## -మొదటి రోజు గణపతిపూజ, గోపూజ, స్వస్తివాచన పూజ
## -పూజా కార్యక్రమంలో పాల్గొన్న రావిరాల గ్రామస్తులు



**మహేశ్వరం, నవంబర్ 25,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహాంకాళమ్మ దేవాలయ ధ్వజస్థంభప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా మొదటి రోజు సోమవారం నాడు ఉదయం 11:00గం?లకు గణపతిపూజ, గోపూజ, స్వస్తివాచనము, రక్షాబంధనము, ఆచార్యాది ఋత్విగ్వరణము, పంచగవ్యప్రాశనము, దీక్షాధారణ, యాగశాలప్రవేశము,షోడశస్తంబపూజ, నాందీ, అఖండదీపారాధన, కర్కరీస్థాపన, యోగినీ, వాస్తు,క్షేత్రపాలక,నవగ్రహ, సర్వతోభద్రాది మంటపారాధన లు,మూలమంత్ర జపములు సాయంత్రం 5:00 గం?లకు అగ్నిప్రతిష్ఠ, అంకురార్పణ, “జలాధివాసం” ప్రదోషపూజ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ– భజన కార్యక్రమములు నిర్వహించారు.రెండవ రోజు మంగళవారము నాడు ఉదయం 9:00 గం?లకు గణపతి ప్రార్థన, యాగశాలా ప్రవేశము, మండప పూజలు, ఆవాహిత దేవతా హవనములు “రుద్ర” హెూమము దుర్గాసూక్త, శ్రీసూక్త, మృత్యుంజయ, మహాసుదర్శన హెూమము ఉదయం 11:00 గం?లకు “ధాన్యాధివాసం” మాధ్యాహ్నిక పూజ, విశ్రాంతిసాయంత్రం 5:00 గం.లకు ఏకాశీతి (81) కలశములతో “మహాసపనము”(అభిషేకము) రాత్రి 7:00 గం?లకు “పుష్ప” సహిత”శయ్యాదివాసము” ప్రదోషపూజ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, భజనకార్యక్రమములు నిర్వహించారు.మూడవ రోజు – బుధవారం నాడుఉదయం 8:00గం?లకు గణపతి ప్రార్థన, యాగశాల ప్రవేశము, మండపపూజలు, వాస్తుపర్యగ్నికరణము, గర్తన్యాసం, రత్నన్యాసం, బీజన్యాసం, ధాతున్యాసం,ఉదయం 9:45ని?లకు “యంత్రప్రతిష్ఠ” తదుపరి “ధ్వజ” పతిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## -ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతి రేఖా





**తలకొండపల్లి నవంబర్25 (ప్రజాజ్యోతి):** బేటి బచావో బేటి పడావో కార్యక్రమము మంగళవారం తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు,మాదకద్రవ్యాల నిర్మూలన,అక్రమ రవాణాపై విద్యార్థుల అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివా హాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యా మరియు భద్రత ఆడపిల్లల ఎదుగుదలకు అవసరమని ప్రతి విద్యార్థిని బాధ్యతాయుతంగా ఉంటూ ఏదైనా సమస్య వచ్చినట్లయితే 1098 హెల్ప్ లైన్‌కి సమాచారం అందించాలని ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతి రేఖా తెలియజేయడం జరిగింది. ఉన్నత విద్యను అభ్యసిస్తూ లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని అమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహా,సూపర్వైజర్ తిరుమల,హెల్త్ డిపార్ట్మెంట్ స్టాఫ్ నశా ముక్త్,భరత్,కోఆర్డినేటర్ సతీష్ తదితరులు ఉన్నారు.

# బ్యాండ్ పోటీలో శ్రీ సత్యసాయి విద్యార్థుల సత్తా

## -ఇంటర్ స్కూల్ బ్యాండ్ పోటీలో మూడో స్థానాన్ని దక్కించుకున్న శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్




**చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):** ఇంటర్ స్కూల్ బ్యాండ్ పోటీలో శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. తెలంగాణ సమగ్ర శిక్షా అభియాన్ లో భాగంగా ప్రభుత్వం నిర్వహించిన ఇంటర్ స్కూల్ బ్యాండ్ పోటీలను హైదరాబాద్ దోమల గూడలోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో నిర్వహించారు. ఈ పోటీలో చేవెళ్ల శ్రీ సత్యసాయి స్కూల్ విద్యార్థులు సత్తా చాటాలు. ఈ పోటీల్లో మొత్తం 15 జట్లు పోటీ పడగా బాలికల బ్రాస్ బ్యాండ్ భాగంలో శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు మూడవ స్థానాన్ని గెలుచుకున్నారు. జనవరి 26 న్యూఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జరగనున్న ఇంటర్ స్కూల్ బ్యాండ్ కార్యక్రమానికి గాను ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలో గెలుపొందిన వారికి రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి విజయలక్ష్మి సమగ్ర శిక్షా అభియాన్ జాయింట్ డైరెక్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ బాలరాజు బహుమతులను అందజేశారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులను శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్ అధ్యాపకులు అభినందించారు.




# మాజీ ఎమ్మెల్యే పిర్యాదుతో కేసు నమోదు.

## -సామ దామోదర్ రెడ్డి, ఈర్లపల్లి మాజీ సర్పంచ్ రాజశేఖర్ పై కేసు నమోదు

**చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):** ఆర్మూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు పై చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్పల్లి మండలం మొకిలా పోలీసులు కేసు నమోదు చేసిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికులు పోలీసుల కథనం ప్రకారం శంకర్ పల్లి మండల పరిధిలోని టంగటూరు రెవిన్యూ సర్వే నెం. 391. 392లోని చట్టభద్ధమైన భూమిపై కొన్నాలుగా కోర్టులో వివాదం నడుస్తుందని జీవన్ రెడ్డి పిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఈ నెల 21న శంకర్ పల్లి మండలంలోని మొకిలా పోలీస్ స్టేషన్లో తమ ఫార్మ్ హౌస్ లో దొంగతనం జరిగిందని పిర్యాదు చేశారు. ఈర్లపల్లి గ్రామపంచాయతీ ట్రాక్టర్ తో తమ భూమిలోకి కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి నీటి పంపు మోటర్లు, మార్బుల్ టైల్స్, ఎయిర్ కండిషనర్లు, విద్యుత్ పరికరాలు, ఇతరాతర వస్తువులు దొంగిలించారని సామ దామోదర్ రెడ్డి, ఈర్ల పల్లి మాజీ సర్పంచ్ రాజశేఖర్ ల పై పిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన మోకిలా పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

**- హామీల అమలు కోసం రౌండ్ టేబుల్ సమావేశం**

**- తెలంగాణ ఉద్యమకారుల పార్లమెంటు ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి**

**చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ యాలల మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నవంబర్ 27 న జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజ యవంతం చేయాలని ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లను స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రారంభించాలని అందులో భాగంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మరిచిపోయిందన్నారు. ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీ వేస్తామని ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పిన మాటలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామన విషయాన్ని గుర్తు చేశారు. ఝూర?ండ్ రాష్ట్ర తరహాలో ప్రతి ఉద్యమ కారులకు 25 వేల పింఛన్ ప్రతి నెల కల్పిస్తామనీ ఉచిత రైల్వే బస్సు సౌకర్యాలు కల్పిస్తామని పదివేల కోట్లతో సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాటలు నెరవేర్చకుండా మాట తప్పారని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో ఉద్యమ కారు లంతా మరో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకే ప్రభుత్వం కృషి

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**నందివాగు ప్రాజెక్టులో చేపపిల్ల విడుదల.**

**షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.**

**గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం**



**మోమిన్ పేట్ నవంబర్ 25( ప్రజా జ్యోతి )** మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పెద్ద మొత్తంలో చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం మోమిన్ పేట్ మండలం నందివాగు చెరువులో చేప పిల్లల విడుదల, మండల కేంద్రంలోని రైతు వేదికలో 48 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, దేవరంపల్లి, చక్రంపల్లి గ్రామాల్లో 3 కోట్ల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను సభాపతి చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో సభాపతి మాట్లాడుతూ... మత్స్యకారుల కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరు వుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటారన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు. జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. నంది వాగు చెరువులో లక్ష 92 వేల చేప పిల్లలను వదలడం జరుగుతుందని సభాపతి తెలిపారు. మత్స్య సహకార సంఘ భవనాలకు తన వంతు కృషి చేస్తానని సభాపతి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ లతోపాటు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని సభాపతి తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందని అదేవిధంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఆడపడుచును గౌరవించుకునే విధంగా నాణ్యమైన చీరలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అంది ంచడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రహదారులకు ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్ల నిర్మాణానికి ఆర్ అండ్ బి ద్వారా 554 కోట్లు, పంచాయతీరాజ్ ద్వారా160 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. మత్స్యకార అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ... మహిళా మత్స్యకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందన్నారు. ప్రతి మత్స్య సహకార సంఘంలో వందకు 100 సభ్యత్వం కలిగి ఉండాలని ఆయన సూచించారు. మత్స్య సహకార సంఘంలో ఉన్న సభ్యులు అకాల మరణం చెందినట్లయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 7 లక్షల రూపాయల నష్టపరిహారం అందిస్తుందని ఆయన తెలిపారు. మత్స్య సహకార సంఘాలకు స్వంత భవనాలు ఉండేవిధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి, మండల ప్రత్యేక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, మత్స్య శాఖ అధికారి రంగనాయాక్, తహసిల్దార్ రవిందర్ , ఎంపీడీఓ సృజన సాహిత్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్, నందీవాగు చెరువు చైర్మన్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది







# లోయర్ ట్యాంక్ బండ్‌లో నగర ప్రజావసరాలపై సమీక్ష



**బోయిన్ పల్లి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ మహానగర పాలన సంస్థ జిహెచ్ఎంసి లోయర్ ట్యాంక్ బండ్‌లో నగర మేయర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నగరంలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు. నగరాభివృద్ధి పనులు, ప్రజావసరాల అంశాలపై సమీక్ష జరిగింది. కూకట్ పల్లి నియో జకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, 119వ డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్ని డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి ఈ సమావేశంలో హాజరయ్యారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు.

**- కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.**

**- ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి.**



**ధారూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో రైతు వేదికలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డు వడ్లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాన్సింగ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలు గ్రేడ్ "ఏ"రకం వరికి రూ. 2389,గ్రేడ్ "బి"రకం వరికి రూ. 2369 మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని తూకం చేసేటప్పుడు ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని తూకం చేసిన రైతులకు వెంటనే బిల్లులు చెల్లించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరించాలని అన్నారు. దొడ్డు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు సన్న వడ్లను గట్టేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యాన్ని తరలించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సన్న వడ్ల కూడా ఇదే వరి కొనుగోలు కేంద్రం ద్వారా తీసుకోవాలని రైతులు చైర్మన్ దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాన్సింగ్. వికారాబాద్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ లాల్ అహ్మద్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాము యాదవ్. ఏపీఎం మంజుల వాణి. నాగసముందర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లి వెంకటేశం. గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్. ఏఈఓ హరి ప్రసాద్. గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రూమ్మ వెంకటేశం. పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి. మాజీ డైరెక్టర్ బస్వరాజ్. మాజీ వార్డు మెంబర్ కొత్తగొల్ల రమేష్. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మామిళ్ల యాదమ్మ. ఐకెపి సిబ్బంది యాదయ్య. అనిత. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ. శేఖర్. శ్రీనివాస్ రెడ్డి. నర్సింలు. మండల సోషల్ మీడియా ఇంచార్జ్ యాదగిరి. యువ నాయకులు రాజు. రైతులు రామప్ప. దశరథం. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# కాశీంపూర్ గ్రామంలో డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ

**-వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి**

**-ఏపీఎం పద్మారావు**

**-గ్రామ సంఘం అధ్యక్షురాలు మంగమ్మ**





**బషీరాబాద్ నవంబర్ 25 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కాశీంపూర్, గ్రామంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి, ఏపీఎం పదామ్రావు ,గ్రామ సంఘం అధ్యక్షురాలు మంగమ్మ డ్వాక్రా మహిళలకు చీరలు పంపించేశారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపించేసినటువంటి చేనేత చీరలు మంచిగున్నాయని కాసింపూర్ డ్వాక్రా మహిళలు సంతోష వ్యక్తం చేశారు. చీరలు అందుకున్న డ్వాక్రా మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సింలు, డ్వాక్రా కమిటీ మెంబర్స్ అరుణమ్మ, పద్మ మ్మ వివో వెంకటమ్మ, ,డ్వాక్రా మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు